# గురుగీత

శ్రీశార్వరి



# GURU GITHA (Anthology)

*Commentary by "Sri Sarvari"*

Editor : Dr. Vaasili Vasanta Kumar

First Edition : November, 2012

Price : Rs. 100/-

**MASTER YOGAASHRAM**
Plot 89, Krishna Enclave, M.D. Farm Road,
Tirumalagiri, SECUNDERABAD - 500 015.
Phone : (040) 2779 0094
Cell : 9010408193

Title Design by
**ANUJAY VOOTLA**

**YOGAALAYA**
Plot No. 90, Krishna Enclave, Tirumalagiri,
SECUNDERABAD - 500 015.
Phone : (040) 2779 6676, Cell : 93 93 93 39 46
www. yogaalaya.org www.yogalaya.in
E-mail : drvaasili@yahoo.co.in

# ఎవరు గురువు?

ఎవరు గురువు? ఎందుకు గురువు? గురువుతో మనకేం పని?

ఈ మూడు అజ్ఞానంతో అడిగే ప్రశ్నలు అనిపించవచ్చు.

కాని అవి జ్ఞానానికి మూడు దారులు. సుజ్ఞానానికి మెట్లు.

అజ్ఞానం నుండి జ్ఞానానికి ఏర్పరచుకున్న మార్గాలు.

గురువు అనుగ్రహం లభిస్తే తప్ప జిజ్ఞాసి బ్రతుకు పండదు. జ్ఞానం అబ్బదు. ఆత్మదర్శనం కాదు. జీవిత లక్ష్యం నెరవేరదు.

గురువు ఎక్కడ ఉంటాడు? ఎలా ఉంటాడు? ఎక్కడా ఉండదు.

జిజ్ఞాసికి కొన్నిచోట్ల గురుదర్శనం అవుతుంది. ఆత్మలోనే నిజ గురుదర్శనం అవుతుంది. అన్వేషికి అన్నిచోట్ల గురుదర్శనం అవుతుంది.

దేవుడు ఉన్నాడో, లేడో మనకు తెలియదు. కాని కనిపించనివాడే దేవుడు. కనిపించినా 'లేని' వాడే భగవంతుడు. భగవంతుడే పరమాత్మ.

సృష్టి ఉన్నది. అది సత్యం, ఉన్నది చెరిగిపోనిది సత్యం.

మనుగడకు ఆధారమైనది జీవం. జీవచైతన్యమే శక్తి. జీవమే జీవనంగా పరిణమిస్తుంది.

గురువు ఎందుకు? నాకు తెలియదు.

గురువు ఎక్కడ ఉంటాడు? అదీ నాకు తెలియని విషయం. చాలా చాలా విషయాలు మనకు తెలియవు. సృష్టి రహస్యాలు మనకు తెలియవు. తెలియవలసిన అవసరం లేదు. తెలుసుకోవలసిన అవసరం ఉందా? ఏమో? మనకు తెలిసిన విషయాలు ఏవీ నిత్యాలు కావు అన్నది పరమసత్యం.

*సత్యం ఏదో ఏమిటో తెలుసుకోడానికి గురువు అవసరం.*

*ఈ కాలంలో నిజమైన గురువులు ఉన్నారా? ఏమో! ఉన్నారేమో!*

*ఈనాడు సూత్రాశ్రమాలు, వ్యాసాశ్రమాలు లేకపోవచ్చు. కాని మనిషిలో జిజ్ఞాస ఉంది. జిజ్ఞాస మొక్కపోలేదు. సత్యాన్వేషణ ఎక్కడా ఆగిపోలేదు. పరిణామం సాగుతూనే ఉంది. పరిణామంతో మనిషి ముందుకు ఎప్పుడూ పోతూనే ఉన్నాడు. మనసు వివేకాన్ని సంతరించుకుంటూనే ఉంది. జ్ఞానంకోసం తపనే తపస్సు. తపస్సు పండాలంటే గురువు కావాలి.*

*ఈనాడు ఏకైక గురువు షిరిడీసాయిబాబా. లక్షలాది మందికి పరోక్ష గురువు సాయి. పిలిస్తే పలికే దైవం సాయి.*

*సాయిబాబా గురువైతే ఆయనకు శిష్యులున్నారా? లేరు గాక లేరు.*

*శిష్యులే లేని గురువు గురువు ఎలా అవుతాడు? సాయిబాబా లాగ.*

*'సాయిబాబా' అంటే 'ఓయ్' అని పలుకుతాడు సాయి.*

*అంటే గురువు అన్నది పిలుపు, తపన తప్ప పీఠాధిపత్యం కాదన్నమాట.*

*ఎవరిని మనం గురువుగా సంకల్పిస్తే, స్మరిస్తే వారే మనకు గురువు. సంకల్పాన్ని వెన్నంటి భావం ఉంటుంది. అది కేవలం భక్తి భావన కాకూడదు. సర్వసమర్పణ కావాలి. హిమాలయాలపై సద్గురువులు ఉండవచ్చు. మహాత్ములు ఉండవచ్చు. వారు భౌతికశరీరాలతో ఉండరు కనుక మనకు కనిపించరు. వారిని మనం భౌతికంగా చూడలేం. మనసుతో సంభావించ వచ్చు. హృదయంతో దర్శించవచ్చు. 'యద్భావం తద్భవతి' అన్నారు.*

*ప్రస్తుతానికి వస్తే ...*

*ఈనాడు దీక్షాగురువులు లభించడం కష్టం. సంప్రదాయాలకు కాలదోషం పట్టింది. ఆశ్రమాలు లేవు, గురువులూ లేరు. అంతా అధునాతనం. నిత్యం గురువు వెంట ఉండి సేవచేసేవారే కనిపించరు. జన్మలో ఒకసారి ఏదో ఒక ఆశ్రమాన్ని దర్శిస్తే చాలనుకుంటున్నారు. దేవునిపైన పూర్తి నమ్మకమే ఉండడం లేదు. గురువుపైన భక్తి ఏం ఉంటుంది!*

***'గురుగీత, గురుచరిత్ర, జ్ఞానేశ్వరి'*** చదవమని సాయిబాబా భక్తులకు చెప్పేవారు. ఆ మూడు పుస్తకాలు శ్రద్ధగా అధ్యయనం చేస్తే గురుతత్వం బోధపడుతుందని సాయి ఆశంస. మనకు తెలిసినంతలో గత ఒకటి రెండు శతాబ్దాలలో ఆధ్యాత్మిక రంగంలో విప్లవం సాధించినవారు : రామకృష్ణ పరమహంస, సాయిబాబా, మాస్టర్ సి.వి.వి., రమణ మహర్షి, శ్రీ అరవింద యోగి. వీరు పంచ మహాపురుషులు. సద్గురువులు. వీరెవరూ ఒక గురువుకు శిష్యులైనవారు కారు. అయినా పూర్ణయోగులైనారు. ఆత్మదర్శనం పొందారు. అయిదుగురూ మాస్టర్లే. మాస్టర్ అంటే బ్రహ్మజ్ఞాని అని అర్థం. శిష్యగణం లేని గురుజనులు. తాము గురువులు కాదని వినయంగా చెప్పుకున్నవారు.

ఎందువలన?

గురుగీత అంటేనే గురుతత్వసార సంగ్రహం! 'గురుగీత'లో గురురహస్యం నిక్షిప్తమై ఉంది. గురువు హృదయం ఉంది. గురువు ఎవరు? అన్నప్రశ్నకు ధీటైన సమాధానం ఉంది.

సాయిబాబా జొరాష్ట్రియన్. పర్షియన్ సూఫీ సంప్రదాయాలు భారతీయ వారసత్వంలోవి కాకపోయినా 'గురువు'కు ప్రాధాన్యం యిచ్చి, 'గురుగీత'ను తలమానికం చేశారు. దీనిని పారాయణ గ్రంథంగా భావించారు. గురుగీత పారాయణతో ఎవరైనా తమ నిజ గురువును చేరగలరన్న హామీ యిచ్చారు.

మనసును గురుభావనతో నింపడం, గురువుపైన లగ్నం చేయడం అన్నది సూఫీ సంప్రదాయం. భగవంతుడు ఒక్కడే అన్నది, భగవంతునికి రూప, నామ, క్రియలు ఉండవన్నది జొరాష్ట్రియన్ పద్ధతి. గురువుతో మానసికంగా అనుబంధం ఏర్పరచుకోవడమే శిష్యతానుగ్రహం. అది ఆత్మానుసంధానం. రామకృష్ణ పరమహంసను, సాయిబాబాను గురువుగా సంభావించేవారు లక్షల సంఖ్యలో ఉన్నారు. అలాగే రమణమహర్షికి, అరవింద యోగికి కోట్ల సంఖ్యలో అభిమానులు ఉన్నారు. మాస్టర్ సి.వి.వి. గారిది మరీ సులభమార్గం. 'మాస్టర్' అని పిలిస్తే పలుకుతారాయన. గురువు కన్న గురుతత్వానికే యోగంలో ఎక్కువ ప్రాముఖ్యత ఉంది.

పుస్తకం మొదటి శ్లోకంలోనే మొత్తం గురుగీత ఉంది.

***'గురుసాక్షాత్ పరబ్రహ్మ'*** ఆ రెండు పదాల్లో మహత్వ తత్వం ఇమిడిపోయింది. అంతేకాదు గురుబ్రహ్మ, గురుర్విష్ణుః, గురుదేవో మహేశ్వరః అనడంలో గురువు ప్రాముఖ్యత ప్రస్ఫుటంగా తెలుస్తోంది. జ్ఞానం కలిగించేది త్రిమూర్తులు కాదు. దేశికుడు కాదు. గురువు మాత్రమే శిష్యులకు జ్ఞానం అనుగ్రహించగలడు. బ్రహ్మం అంటే మాస్టర్ అని అర్థం. బ్రహ్మం ఒక్కడే విశ్వయోగి, జగద్గురువు. పరావిద్యకు గురువు అవసరం.

*గురుగీత సంప్రదాయాన్ని పాటిస్తున్నట్లు అనిపిస్తుంది, కాని యోగసాధనకు స్వతంత్ర మార్గం చూపిస్తుంది. డైరెక్టుగా ఎవరికి వారు యోగం చేసుకునే వీలున్నదని నిర్ధారించింది. శిష్యుని గైడ్ చేసే పని గురువుది. అది శిష్యునికి గురువుపై ఉండే శ్రద్ధాభక్తులు బట్టి ఉంటుంది. ఉత్తినే గురువుగారూ అన్నంత మాత్రాన, పడిపడి కాళ్లకు మొక్కినంతమాత్రాన ఏ గురువు బాధ్యత తీసుకోడు. గురు అనుగ్రహం ఒక్కటే శిష్యులకు రక్షా కవచం.*

*అసలు యోగం, ధ్యానం ఎందుకు చేయాలి? అన్నది సామాన్యుని ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం గురువుల వద్ద ఉండదు. దేవుడి వద్ద కూడా ఉండదు. 'ఆత్మ' అనేది ఒకటి ఉన్నదన్న స్పృహ లేకపోతే ఎవరూ యోగం జోలికి వెళ్లరు. ఆత్మస్పృహకు మూలం ఆత్మసంస్కారం, ఏదో సత్యం తెలుసుకోవాలన్న తపన. ఏ యోగమైనా చివరకు 'సత్యం' అనే రాజబాటలోకి చేరవలసిందే. సత్యం తెలుసుకోవాలంటే ధర్మం పాటించాలి. అది ఆత్మధర్మం. స్వధర్మం.*

*ఆధ్యాత్మికంగా చాలా ప్రశ్నలకు సమాధానాలు దొరకవు. అవి దేవ రహస్యాలు. దేవరహస్యాలు అంటే దేవుళ్లకో, దేవతలకో తెలిసేవి అని కాదు. దేవుళ్లకు సైతం తెలియనివి దేవ రహస్యాలు. సమాధానాలు లేని ప్రశ్నలకు, సమాధానాలు దొరకని ప్రశ్నలకు జవాబులను ఆత్మపరంగా అన్వేషించడమే ధ్యానం, యోగం. దానికి మూలం ఏదో తెలుసుకోవాలన్న తపన, ఆరాటం. అంతకుమించి మహాసిద్ధులు, శక్తులు సంపాదించడం కాదు. లోకాన్ని ఉద్ధరించడం అసలే కాదు. ఏ యోగి, మహర్షి లోకాన్ని ఉద్ధరించింది లేదు.*

వాళ్ల పని వాళ్లు చేసుకుని వెళ్లిపోయినవాళ్లే అందరూ. లోకం లోకంలాగే ఉండిపోయింది. లోకం 'నాకం' కాలేదు. మనుషులు దేవతలూ కాలేదు. లోకం ఎప్పుడూ అసంపూర్ణంగానే ఉంటుంది. ఎప్పుడూ కొంత మరమ్మత్తు పనులు జరుగుతుంటాయి. యోగుల పని లోపాలు చక్కదిద్దడం (Repair) మాస్టర్ సి.వి.వి. గారు ఆ ఒక్కపనికే ప్రాధాన్యం యిచ్చారు. సృష్టి లోపాలను చక్కదిద్దడమే యోగం చేసే పని అన్నారు. చేయవలసిన పనులు పూర్తిచేసి, చేతులు కడుక్కోవడమే యోగులు చేసేపని. ముక్తి కాదు, మోక్షం.

ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలిపోవాలా? ఎప్పటికీ సమాధానాలు లభించవా?

హృదయం లోంచి సమాధానాలు వస్తాయి. ఆత్మ జవాబుదారీ. సమాధానం పొందిన యోగి, హృదయంలో ఆత్మతో సమాధాన పడిన యోగి ఆనందంగా ఉంటాడు. నిత్యం సచ్చిదానందం అనుభవిస్తాడు. అటువంటి యోగి జ్ఞాని. అది జ్ఞాని లక్షణం.

అంటే హృదయ కేంద్రం పైన ధ్యానం చేస్తే, హృదయ కుహరంలోకి చొచ్చుకుపోతే సమాధానాలు దొరుకుతాయన్నమాట. గురుగీత ప్రకారం ప్రతి జిజ్ఞాసి ఒక అన్వేషి. ప్రతి జిజ్ఞాసి తనలోని గురువును అన్వేషిస్తాడు. ప్రతివాని అంతరంగంలో గురువు అజ్ఞాతంగా ఉంటాడు. ఆత్మ గురువును అన్వేషించడమే అసలైన అన్వేషణ. ఆత్మ గురువు దగ్గరకు ముముక్షును చేర్చడమే భౌతిక గురువు చేసే పని.

యోగం చేయడం అన్నది ఒక వ్యసనం. తీరని దాహం.

అది నిరంతర అన్వేషణ. అది దిదృక్షం. అది విజిగీష. యోగం చేయడం అన్నది లాబొరేటరీలో పరిశోధన జరపడం లాంటిది. ఆత్మ పరిశోధన పేరే యోగం. ప్రతి హృదయం ఒక ప్రయోగశాల. ప్రయోగాసక్తి లేనివాడు యోగి కాలేడు. సాధనతో శోధించడమే యోగం. శూన్యంలో చైతన్యం పొందడమే ధ్యానం, తపస్సు.

ఈ కాలంలో గురుగీత పనికొస్తుందా? ఏ కాలంలోనైనా చదువుకు

అక్షరాలే ఆధారం. భాషకు ఆకారం, భావాలకు అలంకారం. నిరక్షరకుక్షి జ్ఞానార్హుడు కాదు, యోగార్హుడూ కాదు.

గురుగీత పారాయణ వల్ల గురువు లేదన్న బెంగ ఉండదు. మనలోని నిజ గురువును వెదికి పట్టుకోవచ్చు. అంటే ప్రయోగం ద్వారా గురుదర్శనం లభిస్తుంది. ఎప్పుడో మోక్షం రావడం అటుంచితే, నిత్య నైమిత్తికాలలో బాసటగా నిలుస్తుంది గురుభావన. గురుకటాక్షం వల్ల ఈతిబాధలు చాలా వరకు తొలగిపోతాయి. సుఖసంతోషాలు మన గుమ్మంలో కొచ్చి తలుపులు తడతాయి. ఆటోమాటిక్‌గా వివేకం, జ్ఞానం కలుగుతుంది. అంతర్దృష్టి ఏర్పడుతుంది. జ్ఞానదృష్టి పెరుగుతుంది.

యోగాన్ని శాస్త్రీయ దృష్టితో అధ్యయనం చేయడం అరవిందయోగితో మొదలైంది. సైంటిఫిక్‌గా ప్రయోగాలు చేయడం మాస్టర్ సి.వి.వి. గారితో అమలైంది. అరవిందునిది జ్ఞానదృష్టి, మాస్టర్ గారిది వైజ్ఞానిక దృష్టి. రమణమహర్షిది పారమార్థిక దృష్టి. రామకృష్ణ పరమహంసది సామాజిక దృష్టి. షిరిడీసాయిబాబాది మానవతా దృష్టి. మనది గురుదృష్టి.

**గురుగీత అంటే చేత వెన్నముద్ద - చెంగల్వ పూదండ.**

**- శ్రీశార్వరి**



# గురుగీత

**గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుదేవో మహేశ్వరః**
**గురురేవ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః.**

ఈ శ్లోకం తెలియని హిందువు ఉండదు.

ఓనమాలు దిద్దించేనాడు, అక్షరాభ్యాసం చేసేనాడు **'ఓం నమః శివాయ'** అని పలికిస్తారు. పలకా బలపం చేతికిస్తారు. మొదట పలికేది, పలక మీద రాయించేది, పలకరించేది **'ఓం నమశ్శివాయ'**తో. అది మంత్రమా, ప్రార్థనా, ఆశంసా అనేది అప్రస్తుతం. ప్రపంచం అంతా శివాత్మకం అని, సర్వం శివమయం అని తెలుస్తుంది. అక్షరాలు నేర్వకముందే శివతత్త్వం గుండెల్లో కొలువు తీరుతుంది.

ఆ తర్వాత నేర్పే మాటలు **'మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ'** ఈ త్రిశరణాలలో భారతీయ తత్త్వం అంతా ఇమిడి ఉంటుంది. భారతీయ సంస్కృతికి ఇవి మూలమంత్రాలు. ఇంకా సరళంగా చెప్పుకోవాలంటే! తల్లి, తండ్రి, గురువు, దైవం అంటాం. మొదటి ప్రాధాన్యత కన్న తల్లిది. భౌతికంగా జన్మను ప్రసాదించేది 'అమ్మ'. పాలు పట్టి పెంచిన

అమ్మ దైవంతో సమానం. ఆ తర్వాత మనల్ని లోకానికి పరిచయం చేసి మనసా, వాచా, కర్మణా ఎదగడానికి దోహదం చేసేది తండ్రి. దైవంతో సమానం. ఆ తర్వాత పరానికి బాట చూపేవాడు గురువు. మనిషి జీవితానికి ముక్కాలి పీట. అమ్మ, నాన్న, గురువు – ఈ ముప్పురూ దైవసమానులు. మనిషి దైవాన్ని కాదనవచ్చు. దేవుడు లేడని వాదించవచ్చు. అమ్మ, నాన్నలు లేరని అనలేడు. మార్గదర్శకత్వం వహించే 'గురువు'ను కాదనలేడు. ఆధ్యాత్మిక గురువు కాకపోయినా, ప్రతి మనిషికి జీవితంలో అడుగడుగునా సలహా లిచ్చేవారు, సహకరించేవారు, దారి చూపించేవారు ఉంటారు. వారంతా గురు సమానులే, దైవ సమానులే కదా!

**"గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుదేవో మహేశ్వరః."**

మనిషి పుట్టడం, మనుగడ సాగించడం, చావడం తప్పనిసరి. మనిషే కాదు, సృష్టిలోకి వచ్చిన ప్రతిది ఒకనాటికి లయిస్తుంది. ఆ పరిణామాలను సృష్టి, స్థితి, లయలు అంటారు. ఆ మూడు పనులు భగవంతుని క్రియలే అయినా, పరబ్రహ్మ కృతాలే అయినా, మూడు విభిన్న క్రియలు కనుక. పరబ్రహ్మ తానుగా ఆ పనులు చేయకుండా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల పరంగా ఆ పనులు నిర్వహిస్తాడు. ఆ మహత్వ కార్యనిర్వహణకు మూడు విభాగాలు సృష్టి, స్థితి, లయలు. సృష్టి కారకుడు బ్రహ్మ, స్థితి నిర్వాహకుడు విష్ణువు, లయ కారకుడు ఈశ్వరుడు.

సరాసరి పరబ్రహ్మను ఉపాసించడం అసాధ్యం కనుక, గురువు ద్వారా ఆ పని జరుగుతుంది. గురువు ద్వారా, ఇహ పరాలకు సంబంధించిన పనులు సాగుతాయి. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు రూపాలున్నాయా? అరూపి అయిన దైవానికి, దైవత్వానికి మనం రూపం కల్పించడం ధర్మమా? అంటే మన ప్రస్థానం మనసు ద్వారా కనుక మనసుకు రూపాలు లేని ఆరాధన సాధ్యపడదు. కనుక మన ప్రాచీనులు త్రిమూర్తులకు రూపాలు కల్పించారు. పరబ్రహ్మకు రూపం లేదు. మన పూర్వులు పరబ్రహ్మను 'పరమాత్మ'గా భావించి వదిలిపెట్టారు.

సైన్సు ప్రకారం చూచినా, సృష్టికి అవసరమైంది శక్తి (Energy) ఆ శక్తిని త్రిమూర్తులు సమానంగా పంచుకున్నారు. త్రిమూర్తులకు మూలం పరమాత్మ. ఈ మూడు శక్తులకు భౌతికంగా ప్రతినిధి గురువు. గురువు ద్వారా పరబ్రహ్మను అనుభూతించ వీలుంది. నిరాకారమైన 'పరబ్రహ్మతత్వం' గురు ప్రజ్ఞలో ఆవిష్కరించ బడుతుంది. అందువల్ల బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల కన్న గురువే అవసరం. త్రిమూర్తులకన్న గురువు గొప్పవాడా అని కుతర్కం అనవసరం. గురుప్రజ్ఞ ముఖ్యం. గురువు సాక్షాత్తు పరబ్రహ్మ ప్రతినిధి. మన ఆత్మ పరమాత్మ అంశ. గురువు ద్వారా జగద్గురువును, పరబ్రహ్మను ఉపాసించేవారికి దేవతలతో పని ఉండదు. దైవారాధనల అవసరం ఉండదు.

అటువంటి పరబ్రహ్మాత్మకమైన గురుదేవునికి నమస్కారం.

★ ★ ★

***ఒక సామెత :***

***మనం బ్రహ్మను గూర్చి తపస్సు చేస్తే అది ఆయనకు నచ్చి వచ్చి వరాలివ్వడు. ఆయన కోపగించుకుంటే విష్ణుమూర్తి రక్షిస్తాడు. విష్ణువుకు కోపం వస్తే అనాధరక్షకుడుగా, ఆపద్బాంధవుడిగా శివుడు ఆదుకుంటాడు. శివునికి కోపం వస్తే గురువు ఆదుకుంటాడు. గురువుకు కోపం వస్తే ఎవరూ మనల్ని రక్షించే వారుండరు.***

# గురుగీత

## (మొదటి ప్రకరణ)

**1. వందే గురు పద ద్వంద్వం అవాఙ్మానస గోచరం**
**రక్త శుక్ల ప్రభామిశ్రం అప్రతర్క్యం పరం మహత్.**

ఈ శ్లోకంతోనే అనుమానం మొలకెత్తుతుంది జిజ్ఞాస కలవారికి.

గురువు గొప్పదనం సరే. అసలు గురువు అంటే రెండు కాళ్లతో నడిచే మనిషా? గురువు పాదాలకు నమస్కరించడంలో తప్పు లేదు. గురువుకు రెండు పాదాలేనా! సామాన్యంగా మనిషికి రెండు పాదాలుంటాయి. గురువుకు రెండే పాదాలైతే ఆయనను గురువుగా ఎందుకు గుర్తించాలి? రెండు చేతులున్న దేవుడినే దేవుడిగా గుర్తించలేక నాలుగు చేతులు అతికిస్తారు. (నాలుగు కాళ్లు, రెండు తలలు పెట్టలేదు).

ఇక్కడ గురువు అంటే జగద్గురువు, పరబ్రహ్మ అనుకోవచ్చు. ఎందువల్ల? గురు పదాలు అవాఙ్మానస గోచరాలు అంటే వాక్కుకు, మనస్సుకు అందని స్థాయిలో ఉంటాయట. మనిషి అయితే రక్తమాంసాలు ఉంటాయి. రక్త శుక్లాలు లేని గురువు మన భావనకూ అందని గురువు. అంటే ఏమిటి? మన భావనకు అందదు ఆలోచనకు అందదు. అవాఙ్మానసం అంటే అది. ఏదో తృప్తి కోసం గురువు గారి పాదాలు కడగడం, పాదపూజలు చేయడం చేస్తుంటారు. అదికాదు. మనసులో ఊహిస్తూ, మనసు దాటి పోవాలి. మౌనంగా ధ్యానించాలి అంతే. ఈ గొడవంతా వస్తుందనే 'తర్కం' వద్దు అని ఒక మెలిక పెట్టారు. పరం ఎప్పుడూ విశ్లేషణకు అందదు. తర్కానికి

అందదు. అంటే భౌతికపరంగానూ భావనా పరిధిలోనూ గురువు ఇమడడు. హృదయం నిర్మలం అయితే ఆత్మ పయనానికి అవరోధాలు ఉండవు. అది నమస్కారంలోని రహస్యం. అది నమస్కార సంస్కారం.

బుద్ధితో సైతం గమనించ వీలు కాని గురుపాదాలను వర్ణించడం ఎలా? అన్ని సుగుణాలు, లక్షణాలు భౌతికంగా ఉన్న గురువుకు ఆపాదించుకుని తృప్తి పడతారు. సూక్ష్మంగా చెప్పాలంటే హృదయస్థుడైన 'ఆత్మగురువు' సాధకునికి లక్ష్యం కావాలి తప్ప భౌతిక గురువులు కాదన్నమాట. ఆత్మ గురువు సేవనం ముఖ్యం. అంటే తన ఆత్మలో తన నిజ 'ఆత్మ గురువు'ను దర్శించగల సాధకునికే పరమపథం లభ్యం.

**2. అచింత్య అవ్యక్త రూపాయ నిర్గుణాయ మహాత్మనే**
**సమస్త జగదాధార మూర్తయే బ్రహ్మణే నమః.**

సర్వజగత్తుకు మూలమైనది బ్రహ్మం. సృష్టికి ఆధారం బ్రహ్మం. **"మూల కారణం బెవ్వడు అనాది మధ్యలయ డెవ్వడు."** అని ప్రస్తుతించబడిన పరబ్రహ్మ తత్వం అది. అచింత్యం అంటే ఊహకు, భావనకు అందనిది. అవ్యక్తం – ఏ విధంగాను దానిని వ్యక్తం చేయలేం. పైగా అరూపం – ఒక రూపం అంటూ ఉంటే కంటిలో చూచినంతవరకు కొంతలో కొంతైనా వర్ణించవచ్చు. అరూపాన్ని వర్ణించడం మనిషికి అసాధ్యం. పోనీ ఒక గుణం ఉందా? అంటే అదీ లేదు – నిర్గుణం. గుణ రహితమైన బ్రహ్మాన్ని ఎలా వర్ణించగలం! మనం ఉన్నది అనుకునే ఆత్మ కూడా అంతే. అంటే అచింత్యం. అంటే అవ్యక్తం? అంటే అరూపం, అంటే నిర్గుణం. మనలో ఉన్నది చిన్న ఆత్మ అయితే పరబ్రహ్మనిది మహాత్మ. ఎల్లలు లేనిది, పరిధుల కందనిది మహాత్మ. పైగా ఒక్క మనిషికే కాదు ... ఒక్క ప్రపంచానికే కాదు సర్వజగత్తుకు, చరాచర ప్రాణికోటికి, స్థావర జంగమాలకూ ఆధారమైనది బ్రహ్మం. అటువంటి బ్రహ్మ భావనకు నమస్కారం.

అమూర్త బ్రహ్మకు గురుమూర్తి ప్రతినిధి. పరమాత్మ గురు రూపంలో కాక, గురు తత్వంలో, గురు భావనలో వ్యక్తం అవుతుంది. కనుక పరబ్రహ్మకు ప్రాతినిధ్యం వహిస్తున్న గురుబ్రహ్మకు నమస్కృతులు.

**3. గుహ్యాత్ గుహ్య తరం విద్యా గురుగీతా విశేషతః**
**త్వత్ ప్రసాదాశ్చ శ్రోతవ్యా తత్సర్వం బ్రూహినః సుత.**

మన ప్రాచీన సాహిత్యం చాలవరకు గురు శిష్య సంవాదాలుగా ఉంటాయి. ఉపనిషత్తులూ అంతే. శిష్యులు అదేమిటి? ఇదేమిటి? అని ప్రశ్నిస్తే ఒక మహర్షి సమాధానం చెబుతుంటాడు – భగవద్గీత కూడ ఒక వ్యాసం లాగనో, పాఠం లాగనో, ఉపదేశం లాగనో ఉండదు. అర్జునుడు అడుగుతుంటే శ్రీకృష్ణుడు సమాధానం చెప్పినట్లు వ్యాస మహర్షి నడిపిస్తాడు. అది ఆనాటి రచనా పద్ధతి. **'సీతారామాంజనేయ సంవాదం'** అలాంటిదే. 'గురుగీత' అలాగే సాగిన రచన. గ్రీకులో **'రిపబ్లిక్'** అనే గ్రంథం అట్లా అరిస్టాటిల్, ప్లేటో మధ్య సంభాషణగా సాగింది. తర్వాతి కాలంలో పురాణాలు, ఇతిహాసాలు కావ్యరూపంలో వచ్చాయి.

ఇక్కడ ఆశ్రమ విద్యార్థులు మహర్షి, సూతుని ప్రశ్నిస్తుంటారు. ఆయన సమాధానాలు యిస్తుంటారు. ఇది ఆనాటి పద్ధతి.

'గురుదేవా! పరావిద్య చాలా నిగూఢం అంటారు. ఆ పరావిద్య రహస్యాలు 'గురుగీత'లో నిక్షిప్తమై ఉన్నవని విన్నాం. దయచేసి ఆ గురుగీత విశేషాలను మాకు వివరించి మమ్మల్ని తరింప చేయండి.'

ఆరంభంలో శిష్యుల వినయ విధేయతలు, గురువుల స్థాయి వారి మధ్య ఉండే సంబంధం ఈ శ్లోకంలోనే కనిపిస్తుంది. అంత వినయంగా శిష్యులు ఉండాలి. గుప్త విద్యా విశేషాలు గురువు అధీనంలో ఉంటాయి. వాటిని గురువు ముఖతః వినాలి. దానిని గురు ప్రసాదంగా శిష్యులు స్వీకరించాలి.

**4. సూత ఉవాచ :**

**కైలాస శిఖరే రమ్యే భక్తి సాధన హేతవే**
**ప్రణమ్య పార్వతీ భక్త్యా శంకరం పయపృచ్ఛత.**

ప్రపంచం మొత్తం మీద ఎత్తైన పర్వతాలు హిమాలయాలు. హిమాలయ శిఖరాలలో ఎత్తయినది ఎవరెస్టు శిఖరం. ఎవరెస్టు శిఖరం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Guru+Githa**

* * *